JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 312 01 బుధవారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# సేవలు లేని క్రిటికల్ కేర్ ఆస్పత్రి

జనసైన్యం సిటి

కరీంనగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కేవలం పేరుకే పెద్ద క్రిటికల్ కేర్ ఆసుపత్రి అన్నట్లు ఉందని, అఘమేఘాల మీద నిర్మించిన క్రిటికల్ కేర్ భవనం రోగుల సౌకర్యాల కోసమా లేక కాంట్రాక్టర్ల ఉఫాధి బిల్లుల కోసమా అని రేవంత్ సర్కారుపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


క్రిటికల్ కేర్ ఆస్పత్రి ముందు ఏఐవైఎఫ్ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేశారు

అనంతరం యుగంధర్ మాట్లాడుతూ క్రిటికల్ కేర్ అంటే అత్యవసర వైద్యం కోసం అన్ని రకాల పరికరాలు, వైద్య బృందం, సిబ్బంది ఏర్పాటు చేయాల్సి ఉండగా కనీస సౌకర్యాలు లేక రోగులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. క్రిటికల్ కేర్‌లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్యం కోసం పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, తగిన సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు.

రోగులకు అత్యవసరమైతే ఎంజీఎమ్ వరంగల్ జిల్లా కేంద్రానికి లేదా హైదరాబాద్ ఎయిమ్స్, నిమ్స్ పంపిస్తున్నారన్నారు ఆసుపత్రిలో సరైన



అర్హత గల సూపరింటెండెంట్ అనుభవం గల వ్యక్తిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డి.ఎం.ఇ పునరాలోచించి నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కాంట్రాక్టర్ అరాచకాలు శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ విభాగాలను కాంట్రాక్ట్ సంస్థకు అప్పగించారని సంబంధిత




భావండ్లపల్లి యుగంధర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి

కాంట్రాక్టర్ సెక్యూరిటీలగాను ఇతరత్రా సిబ్బందులను కాంట్రాక్టర్ మానసికంగా రూడ్ గా ప్రవర్తిస్తూన్నారని తోటి సిబ్బందిని మానసికంగా వేధిస్తూ, ఉద్యోగాల నుండి తొలగిస్తూ రాక్షసానందం పొందుతున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి వారిని ప్రోత్సహిస్తున్న సదరు కాంట్రాక్టర్ అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇంత పెద్ద ఆసుపత్రిలో ఎం.ఆర్.ఐ స్కాన్ సెంటర్, ఆవరణలో ఆర్వో వాటర్ ప్లాంట్, ఏ.టి.ఎం సెంటర్ ఏర్పాటు చేయాలని, ఉచిత డెడ్ బాడీ వాహనాలు, నూతన ఫ్రీజర్లు ఏర్పాటు చేయాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రిపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టాలని యుగంధర్ దృష్టి సారించి కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర కార్యదర్శి చెంచల మురళి, మాడిశెట్టి అరవింద్, ఆడెపు శ్రీనివాస్,రాజు, నరహరి ప్రేమలత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలపై పెరుగుతున్న నమ్మకం

జనసైన్యం సిటి

గురుకుల పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుందని ఇందుకు ప్రధాన కారణం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థలో తీసుకువచ్చిన మార్పులే ప్రధాన కారణం అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గురుకుల పాఠశాలను మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న అల్పాహారం, భోజనం మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా కిచెన్, డైనింగ్ హాల్ తో పాటు స్టోర్ రూమ్ ను మంత్రి పరిశీలించారు. మల్లాపూర్ గురుకుల పాఠశాలకు సరఫరా చేసిన సన్న బియ్యాన్ని మంత్రి పరిశీలించారు.

బియ్యంలో నూకల శాతం ఎక్కువ ఉన్నందున బియ్యాన్ని వెనక్కి తీసుకొని సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యాన్ని పంపించాలని పెద్దపల్లి




రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జిల్లా పౌరసరఫరాల అధికారికి మంత్రి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల గురుకుల పాఠశాలలో 27 లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల వస్తువులను అందించడానికి చర్యలు తీసుకున్నారని మంత్రి వివరించారు. గురుకుల పాఠశాలలో మైనర్ రిపేర్ల కోసం రూ. 69 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలో పై తల్లిదండ్రులకు రోజు రోజుకి నమ్మకం పెరుగుతుంది అని ఎందుకు తగ్గట్టుగా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందని అందించాలని ఈ సందర్భంగా మంత్రి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులను సొంత పిల్లల్లా చూసుకోవాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురుకుల పాఠశాలను మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక నిధులు తీసుకువస్తానని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంత్రి వెంట ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లనాయక్ తదితరులు ఉన్నారు.



అభి తేజ్ కు జన్మదిన శుభాకాంక్షలు



శ్రావణి సంధ్యలకు జన్మదిన శుభాకాంక్షలు



రేణుక కు జన్మ దిన శుభాకాంక్షలు

# పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన లక్ష్యం




**జనసైన్యం సిటి**

2027 లో జరిగే గోదావరి పుష్కరాలు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోరకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ప్రైవేట్ కన్సల్టెన్సీ ప్రతినిధులతో గోదావరి తీరంలో మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఆలయాల అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనకు ఇప్పటికి ప్రభుత్వం రూ. వెయ్యి కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఇందులో ధర్మపురి నియోజకవర్గానికి రూ. 117 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి క్షేత్రానికి పుష్కర స్నానాలు ఆచరించే భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కొరకు తాగునీటి సౌకర్యం, డ్రెస్సింగ్ రూమ్స్, మరుగుదొడ్ల సౌకర్యం, పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు గత గోదావరి పుష్కరాలకు, కృష్ణ పుష్కరాలకు పనులు చేసిన ప్రతినిధులతో కలిసి ఈరోజు పరిశీలించినట్లు మంత్రి తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు చేయాల్సిన ఏర్పాట్లపై కన్సల్టెన్సీ ప్రతినిధు లు పూర్తిస్థాయి నివేదిక అందజేస్తారని మంత్రి తెలిపారు. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నుండి అదనపు నిధులు తీసుకువచ్చి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తోపాటు వేముల రాజు ధర్మపురి మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న , వార్డు కౌన్సిలర్లు చీపిరిశెట్టి రాజేష్, అయ్యోరి గోపాల్, పవన్, ప్రశాంత్, వోజ్జల లక్ష్మణ్ లతో పాటు జక్కు రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు స్వామినాథం ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటాం

**జనసైన్యం సిటి**



కీర్తిశేషులు టీఎన్జీవోల మాజీ రాష్ట్ర అధ్యక్షులు బంగారు స్వామినాథం గారి వర్ధంతి సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ హాజరై స్వామినాథం గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం జిల్లా, తాలూకా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగ సంఘ ప్రతినిధులు స్వామినాథం విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామినాథం ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, బంగారు స్వామినాథం గారు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. ఉద్యోగ సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదికలు ఉండాలనే సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిరంతరం చర్చించి రాష్ట్రంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఉద్యోగ సంఘ భవనాల నిర్మాణానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవం, ఉద్యోగుల స్వాభిమాన పరిరక్షణ కోసం కూడా స్వామినాథం గారు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. తెలంగాణకు మద్దతుగా నిర్భయంగా తన గొంతును వినిపించినందుకు ఎదురైన ప్రతికూల పరిస్థితులను సైతం ధైర్యంగా ఎదుర్కొన్నారని అన్నారు. ఉద్యోగులను అవమానించే వ్యాఖ్యలను ఏనాడూ సహించకుండా, ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అధికారులను, పాలకులను సైతం నిర్భయంగా ప్రశ్నించిన ధీశాలి నాయకుడు స్వామినాథం గారేనని కొనియాడారు.

స్వామినాథం చూపిన మార్గం, వారి ఆశయాలు, విలువలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొంటూ, వారి వారసులుగా ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, తెలంగాణ ఉద్యోగుల ఆత్మగౌరవం కోసం అదే స్ఫూర్తితో టీఎన్జీవోలు నిరంతరం పనిచేస్తాయని మారం జగదీశ్వర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా, తాలూకా నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బంగారు స్వామినాథం గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ రాగి శ్రీనివాస్ మహిళా అధ్యక్షురాలు ఇరుమల్ల శారద జిల్లా సహాధ్యక్షులు రవీందర్ రెడ్డి పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ జిల్లా నాయకులు గంగారపు రమేష్ గౌడ్ ప్రసాద్ రెడ్డి సరిత శైలజ సూర్య కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి బరిగల శ్రీనివాస్ ఆకుల జీవన్ లవ కుమార్ బోనాల రవి రాజశేఖర్ రెడ్డి రెవెన్యూ సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ మల్కా రాజేశ్వరరావు కామ సతీష్ జలాలుద్దీన్ అక్బర్ లక్ష్మీకాంతయ్య తాళ్లపల్లి రమేష్ శ్రీనాథ్ శంషుద్దీన్ శ్రీనివాస్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**జనసైన్యం సిటి**



యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా సిఎస్సి హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా సహజ మరణానికి ఐదు లక్షలు పెంచాలని పెండింగ్ క్లైమ్ వెంటనే నిధులను మంజూరు చేయాలని. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన జీవో 12 ను రద్దుచేసి ప్రభుత్వ హెల్పర్ బోర్డు ద్వారానే కార్మికుల సంక్షేమ పథకాలు అందించాలని . రెన్యువల్ లేని 13 లక్షల మంది కార్మికుల లేబర్ కార్డు రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగా 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ కమిటీ నియమించాలని నిర్ణయ ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలని వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ నియమించకుండా ప్రభుత్వం కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి పేద నిర్మాణ కార్మికుల నోట్లో మట్టి కొడుతున్నారు. బోర్డు నుండి దాటా ఇవ్వలేదని చాకుచూపి వేలాదిమంది కార్మికులకు నష్టపరిహారం ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకొని వందల కోట్ల ఇన్సూరెన్స్ కంపెనీలు దోచుకున్నాయి. ఈ కార్యక్రమంలో మోర మహేష్ కొడిమాల వెంకటేష్ మల్ల మల్ల రవి గుర్రం నాగయ్య అన్నపు రమేష్ నీలం శ్రావణ్ పొడిచెట్టి ప్రభాకర్ పొడిసెట్టి ప్రభు మాట్ల చిరంజీవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైద్యో నారాయణో హరిః !



శ్వేత
వర్ణ కోటు ధరించి..
తేట తెల్లని మనస్సులతో..
మెడలో స్టెతస్కోప్ మాలతో..
లబ్ డబ్‌లతో రోగాల్ని గుర్తించి..
అమృత స్పర్శతో ప్రేమలు పంచి..
మాటల్నే ఔషధాలుగా చేసుకొని..
చిరునవ్వుతో ఆత్మవిశ్వాసం నింపి..
రోగాన్ని తరిమి ఆనందాన్ని ఇచ్చి..
పౌర శ్రేయస్సే లక్ష్యమని తలచి..
శారీరక, మానసిక, సామాజిక..
చికిత్సలతో లోక కల్యాణం చేసి..
ఆయురారోగ్యాలను వడ్డించే..
అలుపెరుగని ఆరోగ్య ప్రదాతలు
విరామమెరుగని వైద్యులు
రోగుల పాలిటి ప్రాణదాతలు
పునర్జన్మనిచ్చే దేవ దూతలు
నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యాలు
రోగులే తమ కుటుంబ సభ్యులు
వ్యాధులే తమ శత్రు మూకలు
కళ్ల ముందు కదలాడే సేవకులు
వైద్యో నారాయనో హరిః జపాలు !

మధుపాళీ

# 2 వ తేదీన ప్రైవేట్ విద్యాసంస్థల బంద్ పిలుపు



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగర పట్టణంలో తెలంగాణ చౌక్ వద్ద బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ అధ్యక్షతన బీసీ సంక్షేమ అనుబంధ సంఘల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ నెల జూలై 2వ తేదీన విద్యాసంస్థలు తరగతుల బంద్ పాటించాలని అదే విధముగా పదివేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఫీజు రియాంబర్స్మెంట్ స్కీమును యధాతథంగా అమలు చేయాలని ఫీజుల బకాయిలు 10 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తు తెలంగాణ రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం పిలువు మేరకు జూలై నెల 2వ తేదీన ఇంటర్ /ఇంజనీరింగ్ / ఫార్మసీ / పీజి / డిగ్రీ తదితర కోర్సులు పూర్తియిన వారికి కాలేజి యాజమాన్యం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో విద్యార్థులు మరియు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఏ కాలేజిలో చూసిన విద్యార్థులు ఫీజులు కట్టలేక నరకయాతన అనుభవిస్తుంటే ప్రభుత్వం నిమ్మకునీరుఎత్తినట్టు వ్యవహారిస్తుంది.అలాగే జీవో నంబర్ 7 ను ఎత్తివేయాలి, యెద విధిగా పాత పద్దతిలోనే ఫీ రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ ను ప్రభుత్వం చెల్లించాలి,కావున ప్రైవేటు విద్యా సంస్థల యజమాన్యాలు ఈ యొక్క బందుకు స్వచ్ఛందంగా విద్యా సంస్థలకు బంద్ చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల డిమాండ్ చేస్తున్నాము,ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్,బీసీ సంఘల నాయకులు దొగ్గలి శ్రీధర్,దొంపాటి మురళి,పీసర రాజు,మాదాసు సంజీవ్,గాజే ప్రజ్యోత్,కైతోజు బ్రమ్మ చారి,రవి గౌడ్,ఆశిష్, సుధాకర్,వెంకటస్వామి,సంజీవ్,తదితర బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తా




**జనసైన్యం సిటి**

వేములకుర్తి గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం మెట్ పల్లి పట్టణంలోని జువ్వడి భవన్ లో ఇటీవల గ్రామ అభివృద్ధి చైర్మన్ గా ఎన్నికైన ఎడిపెల్లి మురళి ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండలాధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తరి రామానుజం,మాజీ ఎంపీపి నేరెళ్ల దేవేందర్, సర్పంచ్ లు బండి రాజేష్, తోట రమేష్, నాయకులు సింగని మారుతి,చల్ల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణ బోధిస్తున్న చార్టర్డ్ అకౌంటెంట్లు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

(01 జూలై "జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం" సందర్భంగా)




సాధారణంగా చార్టర్డ్ అకౌంటెంట్ల(సిఏ)ను "ఆర్థిక వైద్యులు" లేదా "ఫైనాన్సియల్ డాక్టర్స్" అని కూడా పిలుస్తారు. ప్రైవేట్ ప్రాక్టీస్ చేసినా లేదా బహుళ జాతి కంపెనీలో పని చేసినా చార్టర్డ్ అకౌంటెంట్లు తమ విధి నిర్వహణలో భాగంగా ఆయా సంస్థల ఆర్థిక స్థిరత్వానికి దోహదపడతారు. 01 జూలై 1949 రోజున "ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఏఐ)" అనబడే రెండవ అతి పెద్ద అకౌంటింగ్ సంస్థ ఏర్పడిన సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 01 జూలై రోజున దేశవ్యాప్తంగా "జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఐసిఏఐలో సభ్యులుగా ఉన్న భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్లను నియంత్రించడం, వారి యోగక్షేమాలు చూడడం, వారి రంగంలో వస్తున్న మార్పులను అవగాహన పర్చడం లాంటి ముఖ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. నేడు భారత దేశవ్యాప్తంగా 3.5 లక్షల 'సిఏ'లతో నిబద్ధతతో కొనసాగుతున్నది.

**చార్టర్డ్ అకౌంటెంట్ల ప్రాధాన్యం:**

నేడు 76వ జాతీయ చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం జరుగుపుకుంటున్న వేళ వ్యాపార/ప్రభుత్వ/ప్రభుత్వేతర సంస్థ ఆర్థిక పారదర్శకత, ఫైనాన్షియల్ రిపోర్టింగ్, ప్లానింగ్, ఇంటర్నల్ కంట్రోల్, కార్పొరేట్ గవర్నెన్స్, ఆదాయ పన్నుల సంస్కరణలు, కార్పొరేట్ ఆర్థిక లావాదేవీలు, ఆడిటింగ్, ఆర్థిక నిర్ణయాల్లో సలహాలు ఇవ్వడం, ఆర్థిక విశ్లేషణలు, రిస్క్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ చట్టాల అమలు, సరైన జమ ఖర్చులను చూపడం లాంటి పలు విధులను వృత్తి విలువలతో నిర్వహించడానికి వెన్నెముకగా 'సిఏ'లు నిలుస్తున్నారు. జాతీయ సిఏల దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా సిఏల సేవలను కొనియాడడం, దేశ ఆర్థిక ప్రగతిలో వారి పాత్రను సామాన్య జనాలకు అవగాహన పర్చడం, ఉత్తమ సిఏలను సన్మానించడం, యువతను సిఏ వృత్తి వైపుకు ఆకర్షించడం, ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడం, ఐసిఏఐ సంస్థ ప్రగతిని గుర్తించడం, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం, సెమినార్లు లేదా వెబినార్లను నిర్వహించడం, సిఏలకు కృతజ్ఞతలు తెలుపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.

**జాతీయ సిఏల దినోత్సవ ఇతివృత్తం-2026 :**

2026 జాతీయ సిఏల దినోత్సవం ఇతివృత్తంగా ఒక ప్రత్యేక అంశాన్ని నిర్ణయించకపోయినా "వన్ ప్రొఫెషన్, వన్ లెగసీ,, వన్ సెలబ్రేషన్" అనే అంశం చుట్టు ప్రచారం నిర్వహిస్తున్నారు.

అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. నేటి డిజిటల్ ఏఐ యుగంలో సిఏలు నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, ఏఐ టెక్నాలజీ వాడుకోవడం, బ్లాక్‌చైన్, డాటా అనాలిసిస్ వాడుకోవడం తప్పనిసరి కానుంది. ఇలాంటి అత్యాధునిక టెక్నాలజీని సిఏలకు పరిచయం చేయడానికి ఐసిఏఐ స్వచ్ఛందంగా చొరవ తీసుకుంటున్నది. అంకితభావం, వృత్తి నిబద్ధతను ప్రదర్శిస్తున్న సిఏలు దేశ ఆర్థిక వ్యవస్థలకు మూల స్థంభాలుగా నిలుస్తున్నాయి.

01 జూలైన మన చుట్టు ఉన్న సిఏలను కలిసి కృతజ్ఞతలు తెలియజేద్దాం, వారి శ్రమకు తగిన గుర్తింపును ఇద్దాం. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ, వ్యాపార రొంగానికి నిపుణుల సలహాలు అందిస్తున్న సిఏలకు జాతీయ సిఏల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

**జనసైన్యం సిటి**




డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ శ్రీరామ్ గారికి వినతిపత్రం అందజేసి, కరీంనగర్‌లోని శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌పై సమగ్ర విచారణ చేపట్టి ప్రజల ప్రాణాల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, గతంలో వేరే భవనంలో నిర్వహించబడిన శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ ప్రస్తుతం నూతన భవనంలో వైద్య సేవలు నిర్వహిస్తోందని, ఈ మార్పుకు సంబంధించిన అన్ని చట్టబద్ధ అనుమతులు, షిఫ్టింగ్ ప్రక్రియ, భద్రతా ప్రమాణాలు, లైసెన్సులు, ఇతర అనుమతులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.నూతన భవనంలో ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలోనే ఓపీ, ఐపీ సేవలు నిర్వహించడం అత్యంత బాధ్యతారాహిత్య చర్య అని అన్నారు. చికిత్స కోసం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశాల్లో సంబంధిత శాఖలు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌లో ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు, భవన భద్రత, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య ప్రమాణాలు, తాగునీటి సౌకర్యం, రోగుల భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డిమాండ్ చేశారు. కేవలం పత్రాల పరిశీలనతో కాకుండా ప్రత్యక్ష తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాలని కోరారు.అదేవిధంగా శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్‌లో రోగుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ప్రత్యేక విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య సేవలను వ్యాపారంగా మార్చి ప్రజల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకుని లాభాలు పొందే ధోరణిని ప్రభుత్వం ఉపేక్షించకూడదన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, మున్సిపల్ శాఖ, కాలుష్య నియంత్రణ బోర్డు తదితర సంబంధిత శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, షిఫ్టింగ్ అనుమతులు, ఫైర్ సేఫ్టీ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, భవన భద్రత, ఇతర చట్టబద్ధ అనుమతులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి వెల్లడించాలని కోరారు.విచారణలో నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ యాజమాన్యంపై సంబంధిత చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులు ఉన్నట్లయితే వారిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల ప్రాణాల కంటే ఏ ప్రైవేట్ ఆసుపత్రికీ వ్యాపార ప్రయోజనాలు ముఖ్యమైనవి కావని, నిబంధనలను ఉల్లంఘిస్తూ వైద్య సేవలు నిర్వహించే వారిపై జిల్లా అధికారులు ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిడులకు తలొగ్గకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .వైద్య అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు ప్రారంభించకపోతే, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి నరసింహ హాస్పిటల్ ముందు, డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహించి ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, కృష్ణా, రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి అశోక్, అరవింద్, నాయకులు జీవన్,సతీష్ నగేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# వైద్యో నారాయనో హరిః

## (01 జూలై "జాతీయ వైద్యుల దినోత్సవం" సందర్భంగా)

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

వైద్యులు దేవుళ్లతో సమానం. అమ్మానాన్నలు జన్మనిస్తే అనారోగ్య సమయంలో ప్రాణాలు నిలుపుతూ వైద్యులు పునర్జన్మనిస్తారు. స్వచ్ఛమైన తెల్లని కోటు, ఆత్మీయ చెరగని చిరునవ్వు, మొక్కవోని నిబ్బరం, అలుపెరుగని అంకిత భావం, విసుగెరుగని వృత్తి నిబద్ధత, స్వస్థత వర్షించే స్పర్శలు, రోగుల పాలిటి దైవ హస్తాలు, ధైర్యాన్ని నూరిపోసే వాక్చాతుర్యాలు, కరుణ కుమ్మరించే సుగుణాలు లాంటి అనేక ఆదర్శ వ్యక్తిత్వ లక్షణాలు కలిగిన వైద్యులు మన ముందు కనిపిస్తున్న దైవ స్వరూపాలు. వైద్యులు వేసే ప్రతి అడుగు, మాట్లాడే ప్రతి పదం, చేసే ప్రతి చికిత్స, ఇచ్చే ప్రతి సలహా లాంటివి అన్నీ రోగులకు ఆరోగ్య భాగ్యం కలిగించడానికే అంకితం అని తెలుసుకోవాలి. వైద్యుల మానవీయ సంబంధాలు, పాటించే జీవన/వృత్తిపరమైన విలువలు, ఆధునిక వైద్య శాస్త్ర పరిజ్ఞానం, అపార త్యాగ గుణం, తన శ్రేయస్సును పక్కనపెట్టి రోగుల శ్రేయస్సుకు పాటుపడే నిస్వార్థ జీవి ఓ అసాధారణ వైద్యుడు. కరోనా లాంటి విపత్తుల సమయంలో తమ ప్రాణాలను అడ్డుపెట్టి కోట్ల మందికి పునర్జన్మను ఇచ్చిన వైద్యుల అమూల్య సేవలకు తత్సమాన్ని లేదు, వైద్యుడికి ప్రత్యామ్నాయం లేదు.

**జాతీయ వైద్యుల దినోత్సవం–2026 :**

పశ్చిమ బెంగాల్ 2వ సిఎంగా సేవలు అందించిన భారత రత్న డా: బిధన్ చంద్ర రాయ్ లేదా డా : బి. సి. రాయ్ జన్మదినం (01 జూలై 1882), వర్ధంతి (01 జూలై 1962) సందర్భంగా భారత దేశవ్యాప్తంగా 01 జూలై రోజున "జాతీయ వైద్యుల దినోత్సవం (నేషనల్ డాక్టర్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రఖ్యాత ఫిజీసియన్‌గా వైద్య సేవలు అందించిన డా: బి సి రాయ్ చొరవతో ఇండియన్ మెడికల్ కౌన్సిల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్లు ప్రారంభం కావడం విశేషం. త్యాగ నిరతి, వృత్తి నిబద్ధత, ప్రేమ మూర్తి అనే పదాలకు నిదర్శనం వైద్యులు మాత్రమే. 2026 జాతీయ వైద్యుల దినోత్సవం ఇతివృత్తంగా "బిహైండ్ ది మాస్క్ : హూ హీల్స్ ది హీలర్స్" అనే అంశాన్ని తీసుకొని సమాజ ఆరోగ్య పరిరక్షణకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న వైద్యుల మానసిక, శారీరక, వృత్తిపరమైన సమస్యలను కూడా అర్థం చేసుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.



**వైద్యుల ప్రధాన విధులు:**

పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగం లాంటి ప్రధాన సమస్యలు భారతీయులకు అనారోగ్య సమస్యలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా పలు సవాళ్లను ఎదుర్కొంటూనే, అధిక పని గంటలు పని చేస్తూ, శారీరక అలసట, మానసిక ఒత్తిడిని పక్కన పెట్టి రోగులకు వైద్యం చేయడంలోనే దృష్టిని కేంద్రీకరించే వైద్యుల మానసిక స్థితిని అర్థం చేసుకున్న వారికి డాక్టర్లపై అపారమైన ప్రేమాభిమానాలు జనిస్తాయి. పౌర సమాజ ఆరోగ్యమే ఆయనకు ఆనందానిస్తుంది. రోగులకు వ్యాధి నయం అయితే వైద్యులు అపూర్వ విజయంగా భావిస్తారు. రోగుల వేదనలు తన మనసును కలిచి వేస్తాయి. అధిక పని గంటలు, విశ్రాంతి లేని వృత్తి నిబద్ధతలను ప్రదర్శించే వైద్యులు రోగుల పాలిటి ఆపన్నహస్తాలు, ఆయురారోగ్య ప్రదాతలు. రోగాలను నయం చేయడం మాత్రమే కాకుండా ఆత్మ విశ్వాసం నింపే అద్భుత మాటలు, సకాలంలో రోగ లక్షణాలను బట్టి వైద్య చికిత్స చేయడం, దీర్ఘకాలిక రోగాలకు ఉపశమనం కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని వివరించడం, వ్యాధుల వ్యాప్తి పట్ల అవగాహన కల్పించడం, రోగాల నివారణకు మార్గాలను చూపడం, భావోద్వేగ మద్దతు ఇవ్వడం, రోగులకు తగు సూచనలు చేయడం, అత్యవసర వైద్య సేవలను అందించడం, ఆరోగ్యకర పౌర సమాజాన్ని నిర్మించడం, రోగికి మానసిక/శారీరక సాంత్వన కల్పించడం లాంటి లక్ష్యాలతో వైద్యులు అద్వితీయ అసమాన సేవలను అందిస్తున్నారు.



**జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమాలు:**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మన కుటుంబ వైద్యులను కలిసి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలపడం, తగు రీతిలో డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేయడం, ప్రేమగా బహుమతులు అందజేయడం, సామాజిక మాధ్యమాల్లో వైద్య వృత్తి పట్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, మన ఊరు వాడల్లో వైద్యులను సన్మానించుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించవచ్చు. భవిష్యత్తుపై ఆశలను కలిగించడం, రోగుల శ్రేయస్సుకు పాల్పడడం, రోగుల్లో విశ్వాసం నింపడం లాంటివి నిరంతరం తమ విధులుగా భావిస్తున్న ఆదర్శ వైద్యులకు వందనాలు, వారి సేవలకు శతకోటి కృతజ్ఞతలు. ప్రతి 1,000 మంది జనాభాకు ఒక వైద్యుడు, ముగ్గురు నర్సులు ఉండాలి. నేడు భారతంలో ప్రతి 1,456 మందికి ఒక వైద్యుడు, 1.7 నర్సులు మాత్రమే ఉన్నారు. మన దేశంలో వైద్యులు, నర్సుల కొరత ఉండడంతో వైద్యం అందరికీ అందడం లేదు.

పొడిగించబడిన పని గంటలు, భావోద్వేగ సమస్యలు, శారీరక అలసట, మానసిక ఒత్తిడి, పరిమిత వనరులు, చట్టబద్ధమైన సమస్యలు, విలువలతో కూడిన వృత్తి నిబద్ధతలు లాంటి సవాళ్ల నడుమ వైద్యవృత్తి ఒక చాలెంజిగ్ వృత్తిగా మారుతున్నది. రోజురోజుకు వృత్తిలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటూ ప్రాణాలను కాపాడాలనే ఏకైక లక్ష్యంతో తమ జీవితాలను ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి అంకితం చేస్తున్న వైద్యులు సదా ప్రశంసనీయులు, అభినందనీయులు. ం



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు


ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం




తిరుపతి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

# కళ్ళు లేని కబోధి ఇక నైనా కళ్లు తెరువు



జనసైన్యం సిటి

తెలంగాణ చౌక్ లో రాజ రా దీజ మైనార్టీ క్రాటాశీక్ట్ అసోసియేషాన్ ఆధ్వర్యంలో .నల్ల బ్లాడ్జిలతో .ప్లకర్డ్స్ తో నిరసన తెలియజేయడం జరిగింది .సీఎం రేవంత్ రెడ్డి BRS పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి DR RS ప్రవీణ్ కుమార్ గారిని రాజకీయాశీగా ఎదుర్కోనే దమ్ము ధైర్యం చేయాలక ప్రవిన్ కుమార్ భద్రతను కుదించే ప్రక్రియ స్టార్ట్ చేసాడు ఎవరైనా తనని తన ప్రభుత్వంని విమర్శలు చేస్తే ఒంటి కాలు మీద లేస్తూ తన ముఖ్యమంత్రి అనే విషయాన్ని మార్చిపోయి గల్లీ లీడర్ లాగా మడ్లతున్నాడు ఫాక్స్ కేసులో మైనర్ బాలికకు న్యాయం చేయాలనీ పోరాటం చేసినప్పటి నుండి తన చిరకాల మిత్రుడు బండి సంజయ్ కొడుకు అన్యాయం జరిగింది అని తెగ బాధపడుతూ ప్రవీణ్ కుమార్ గారి మీద కక్ష పూరితమైన కుట్ర పన్నుతూ ఇలాంటి చర్యలు పాటు పడుతున్నారు రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఒక్కరోజు తెలశీగాణ ఉద్యమంలో పాల్గొనలేదు ఆంధ్ర నాయకులూ మోచేతి నీల్లు తాగి ఇవ్వాళ హైదరాబాద్ పేద ప్రజల భూములు కబ్జాలు చేస్తూ వాళ్ళ రక్తం తాగుతున్నాడు అలంటి వ్యాక్తికి ఇవ్వాళ 4o4 గన్మెన్ లని కేటాయించాడం సిగ్గుచేటు అని అన్నారు తన ఉద్యోగ జీవితంలో 26సశీవత్సరాలు దేశ కోసం పాటు పడ్డాడు ఆ తరువాత గురుకుల సెక్రటరిగా పేద పిల్లలను డాక్టర్గా .ఇంజనీర్ గా .పైలట్స్ .సైశీటిస్టా .ఇలా ఎన్నో రకాలుగా తీర్చిదిద్దిన మనసున్న మనిషి RS ప్రవీణ్ కుమార్ అని అన్నారు అలంటి వ్యక్తికి ఇవ్వాళ భద్రత కుదుశీపు అనేది రాజకీయా కక్షగా మేము బావిస్తున్నం అని అన్నారు RSP పై ఇగ వాలిన రాష్ట్రము అగ్నిగుండంగా మారుతుంది అని అన్నారు. ఇ కార్యక్రమాశీలొ కరీంనగర్ జిల్లా ఇంచార్జి మేకల రవీందర్ .దుస్స కుమా స్వామి .పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మొలుమ్మూరి చంద్రశేఖర్ .జగిత్యాల జిల్లా ఇంచార్జి మైస శ్రీధర్ .అడ్వాకెట్ బొంకూరి మోహన్ .నిరంజన్ .మహిళా నాయకురాలు నలువలా జమున .వంశీ .అక్షయ్ .అసంపల్లి రాకేష్ .కల్లేపల్లి తిరుపతి .మహమ్మద్ షమీ .రిషి .తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ హటావో, తెలంగాణ బచావో



జనసైన్యం సిటి

జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ పాఠశాలలు ఎస్ఆర్, శ్రీ చైతన్య, అల్ఫోర్స్, నారాయణ యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో నిలువు దోపిడీ చేయడాన్నీ ఖండిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ×దీ చౌరస్తాలో నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (చీూఖీ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చీూఖీ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలోని కార్పొరేట్ పాఠశాలలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేస్తూ, మరోవైపు అడ్మిషన్ పొందిన విద్యార్థుల కు సంబంధించి ఫీజు కన్ఫర్మేషన్, అడ్మిషన్ ఫీజు అంటూ దందా నిర్వహిస్తున్నారు.పుస్తకాలు, యూనిఫాంల పేరు తో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ విషయాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. మరోవైపు కొన్ని కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు విద్యాశాఖ అధికారులు మమ్మల్ని ఏం చేయలేరంటూ బాహాటంగానే చెబుతూ ప్రశ్నించే వారిపై మావి కార్పొరేట్ సంస్థలు అన్నంత ఫీజులు చెల్లించే స్తోమత లేని వారు ప్రభుత్వ పాఠశాలలో వేసుకోవాలని ఎదురుదాడికి దిగుతున్నారని వారు వాపోయారు. కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలను వారి పాఠశాల పేర్లతో ముద్రించి విక్రయిస్తూ /"విద్యాశాఖ నిబంధనలను కాళరాస్తున్న" అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని,పుస్తకాల పై అధిక ధరలు ముద్రించి దోచుకుంటున్నాయని,పుస్తకాలను ఆయా పాఠశాలలకు దగ్గరలోని ఏదో ఒక శెట్టర్ రూమ్, లేదా ఇంటిని అద్దెకు తీసుకుని బహిరంగంగానే విక్రయిస్తున్నారని అన్నారు.

ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెల రోజులన్న గడవక ముందే వివిధ రకాల పేర్లు (టెక్నో,ఐఐటీ, నీట్, స్మార్ట్, ఐ.పి.ఎల్, సి.బి.ఎస్.ఈ, ఇంటర్నేషనల్, ఓలాశీప్యాడ్, కాన్సెప్ట్, ఏక్షెలేన్సివ్) లాంటి పదాలు తగిలించి కనీస మౌలిక వసతులు లేకుండా ఇష్టానుసారంగా నియంత్రణ లేని ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై విద్యా శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (NSF) ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ విద్యార్థి సంఘాలతో కలిసి రూపొందించి త్వరలోనే జిల్లా విద్యాశాఖ అధికారి గారి కార్యాలయాన్ని సైతం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్, జిల్లా కన్వీనర్ జాబు ఆశిష్ కుమార్,ఇర్ఫాన్, అశ్వంత్,సంతోష్,అంజి తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌ను కలిసిన కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్



జనసైన్యం సిటి

హైదరాబాద్ వేదికగా మంగళవారం రోజున జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కోలగని శ్రీనివాస్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.తెలంగాణలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కైవసం చేసుకుని, మేయర్ పీఠాన్ని దక్కించుకున్నందుకు నితిన్ నబిన్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు. కరీంనగర్ నగరపాలక సంస్థకు మంచి గుర్తింపు తీసుకువచ్చేలా, ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా పనిచేయాలని మేయర్ కు నితిన్ నబిన్ సూచించారు. అలాగే బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర పరిశీలకులు సునీల్ బన్సల్ ను మేయర్ కొలగాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకోవడం పట్ల సునీల్ బన్సల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మేయర్ ను సునీల్ బన్సల్ అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ..."పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ స్వయంగా అభినందించి సన్మానించడం తనకు మరిచిపోలేని అనుభూతిని ఇచ్చిందని, వారి సూచనలను శిరసా వహిస్తామన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థను రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు. . ప్రస్తుతం స్మార్ట్ సిటీ, అర్బన్ డెవలప్మెంట్ నిధులతో నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని , ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రతి డివిజన్ సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతాం" అని మేయర్ కోలగాని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# తపస్ ప్రాథమిక సభ్యత్వానికీ రాష్ట్ర పదవికీ రాజీనామా చేసిన శ్రీనివాస్

జనసైన్యం సిటి



తపస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ కార్య వర్గ సభ్య పదవితో పాటు తన ప్రాథమిక సభ్యత్వం నకు రాజీనామా చేసి తన రాజీనామా పత్రం లను తపస్ తెలంగాణ రాష్ట్ర శాఖకు అందజేసినట్టు మంగళవారం రోజు మధ్యాహ్నం వేళలో రోట్టే శ్రీనివాస్ మీడియాకు తెలుపుతూ త్వరలోనే తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తా అని మీడియాకు తెలిపారు. ఇన్ని రోజులుగా తనకు సంఘ భాధ్యతలను అప్పగించి సంఘ భాధ్యతలును నిర్వహించడానికి సహకరించిన తపస్ తెలంగాణ రాష్ట్ర శాఖ కమిటీ సభ్యులతో పాటు, తపస్ కుటుంబ సభ్యులు అందరికి తన హృదయ పూర్వక ధన్యవాదములను తెలియజేశారు.

# మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి




జనసైన్యం సిటి

దేశంలోకి అక్రమంగా మాదక ద్రవ్యాల రవాణ చేసి యువతను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్న ఈసమయంలో వాటిపట్ల విద్యార్థిని, విద్యార్థులు అప్ర మతంగ వుండాలని మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవ అపర్ణ మల్లాది పిలుపు నిచ్చారు, మంగళవారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మంథని లో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది ,ఈ సమావేశంలో బర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్ హరి బాబు,ఉపాధ్యక్షులు కె రఘోతం రెడ్డి లు మాదక ద్రవ్యాల వాడకం, ఆరోగ్య పరమైన, చట్ట పరమైన విషయాల పై అవగాహన కల్పించారు,ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ సుమలత, న్యాయ వాదులు శశి భూషన్ కాచే, సతీష్,సిరి వెన్నెల పాల్గొన్నారు

## కేశవ ఈఎన్‌టి ఆసుపత్రిలో ఉచిత నోటి, గొంతు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**జనసైన్యం సిటి**

శాతవాహన లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు లయన్ డాక్టర్: సిహెచ్ రమణాచారి నేతృత్వంలో 01 జూలై 2026, బుధవారం రోజున ఉచిత నోటి (మౌత్), గొంతు (త్రోట్) క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు లయన్ మద్రిపల్లి మహేందర్, లయన్ నార్ల వేణుగోపాల్, లయన్ మెరుగు ప్రవీణ్ కుమార్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. పాన్, గుట్కా, ఆల్కహాల్, స్మోకింగ్, డ్రగ్స్ దురలవాట్లతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారినపడడమే కాకుండా నోటి, గొంతు, స్వరపేటిక క్యాన్సర్ వ్యాధుల బారినపడి ప్రాణాలు సహితం కోల్పోతున్నారని డాక్టర్ రమణాచారి పేర్కొన్నారు. ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని అనుకునే వారు 01 జూలై 2026 రోజు ఉదయం 8 నుండి 10 గంటల లోపు కేశవ ఈఎన్‌టి ఆసుపత్రి, సవరన్ స్ట్రీట్, కరీంనగర్‌లో రిపోర్టు చేయగలరు. పూర్తి వివరాలకు 8074093923 నెంబర్‌కు కాల్ చేయగలరు.

## వి బిజి రామ్ జీ పథకం పై జరిగే నిరసనలకు కెవిపిఎస్ మద్దతు

### కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్.

**జనసైన్యం సిటి**



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్ ) రేపు జరిగే విబిజి రామ్ జీ పథకం కు వ్యతిరేకం దేశ వ్యాప్తంగా రేపు జరిగే నిరసనలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది. వీబీ-జి రామ్ జీ ( వికసిత భరత్- గ్యారంటీ ఫర్ రోజుగారు యోజన పథకం ). ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పాత మహాత్మా గాంధీజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పొందే ఉపాధిని దెబ్బ తీసిందని అన్నారు. ఉపాధి కూలీలకు ఉపాధి హక్కు నూతన పథకం ద్వారా బలహీనపడుతుందాని అన్నారు. కొత్త పథకంలో నిధుల కేటాయింపును కేంద్రం నిర్ణయించే "నార్మేటివ్ అలొకేషన్" విధానం ప్రవేశపెట్టడం వల్ల గ్రామీణ కార్మికులకు పని హామీ తగ్గవచ్చని కేవీపీఎస్ భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర, నిర్ణయాధికారం తగ్గి, కేంద్ర నియంత్రణ పెరుగుతుందని కేవీపీఎస్ విమర్శిస్తోంది. ఈ కారణంతో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. గ్రామీణ పేదలకు ఉపాధి భద్రత కల్పించిన మహాత్మా గ్రామీణ జాతీయ రూరల్ ఉపాధి హామీ పథకం ను రద్దు చేయకుండా, దానిని మరింత బలోపేతం చేయాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తోంది. కొత్త పథకంలో రాష్ట్రాలపై ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని, ఇది వెనుకబడిన రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని కేవీపీఎస్ అభిప్రాయపడుతోంది.

## కొండగట్టు అంజన్నకు అగ్గిపెట్టెలో ఇమిడే పట్టు శాలువా బహుకరణ



కొడిమ్యాల జనసైన్యం

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారికి రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ అగ్గిపెట్టెలో ఇమిడేంత సూక్ష్మంగా నేసిన ప్రత్యేక పట్టు శాలువాను భక్తిపూర్వకంగా స్వామి వారికీ సమర్పించారు. అత్యంత సన్నని పట్టు దారాలతో, ఎంతో శ్రమించి రూపొందించిన ఈ అరుదైన శాలువా ఆయన చేనేత నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచింది. అగ్గిపెట్టెలో ఇమిడిపోయే ఈ పట్టు శాలువా ఆలయానికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హరిప్రసాద్ శాలువాను ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ ఆంజనేయస్వామి అనుగ్రహంతోనే ఈ కళాఖండాన్ని రూపొందించి సమర్పించే అవకాశం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు. చేనేత కళ వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# బీసీ సంఘం నాయకులు అరెస్టు



జనసైన్యం సిటి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు 30 న తలపెట్టిన కాలేజీల బంద్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా బీసీ నాయకులను అరెస్టు చేసి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అది మల్లేశం పటేల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసిపేద్ది శ్రీధర్ రాజు మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఇప్పుడు అప్పుడు చెల్లిస్తాం అంటూ ఎనిమిది వేల కోట్ల బకాయిలు విడుదల చేయకుండా పెండింగ్లో పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో మంత్రులను ఎమ్మెల్యేలను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫీజుబకాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఆర్ కృష్ణయ్య తలపెట్టిన కాలేజ్ బందులో భాగంగా బీసీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగిందన్నారు . అరెస్టు వల్ల ఉద్యమాన్ని ఆపేది లేదని విద్యార్థుల పక్షాన న్యాయం జరిగేంత వరకు పోరాడతామని ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని చూస్తే మాత్రం రాష్ట్ర అగ్ని గుండంగా మారుస్తామని హెచ్చరించారు. 14 లక్షల మంది విద్యార్థుల జీవితాలను ఆగం చేయొద్దని కోరారు. అరెస్టు అయిన వారిలో అనుమాస నితిన్, రవీంద్ర చారి, నల్లగొని శ్రీనివాస్, ముదుపు ప్రసాద్ బీసీ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## వేగంగా మారుతున్న విలువల పతనం - ఆందోళనలో భారత ప్రజల భవిష్యత్తు.



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

ఒక దేశ భవిష్యత్తును కేవలం ఎన్నికల ఫలితాలు, ఆర్థిక వృద్ధి శాతం లేదా సాంకేతిక పురోగతి మాత్రమే నిర్ణయించవు. ప్రజాస్వామ్య బలం, ఆర్థిక అవకాశాల సమాన పంపిణీ, సామాజిక విశ్వాసం, శాస్త్రీయ దృక్పథం, సాంస్కృతిక సహనం అనే ఈ ఐదు స్తంభాలపై ఒక సమాజం నిలబడుతుంది. వీటిలో ఏదైనా బలహీనపడితే దేశం ముందుకు వెళ్తున్నట్లు పైకి కనిపించినా, అంతర్గతంగా అసమతుల్యతలు పెరుగుతాయి. ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన ధోరణులు, వేగంగా మారుతున్న పరిణామాలు ఈ విషయాన్ని మరోసారి తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి.

దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. డిజిటల్ సేవలు, మౌలిక వసతులు, స్టార్టప్‌లు, అంతరిక్ష రంగం, తయారీ పరిశ్రమల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. అయితే అభివృద్ధి అనేది కేవలం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలతో మాత్రమే కొలవలేం. ఈ అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా చేరుతున్నాయా? ప్రజాస్వామ్య సంస్థలు బలోపేతమవుతున్నాయా? సామాజిక విశ్వాసం పెరుగుతోందా? అనే ప్రశ్నలు కూడా అంతే ముఖ్యమైనవి.

ఇటీవలి సంవత్సరాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య నాణ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలు ఏదో ఒక రకంగా క్రమంగా జరగడం మాత్రమే ప్రజాస్వామ్యానికి గీటురాయి కాదు. అందులో ప్రజల భావప్రకటన స్వేచ్ఛ, స్వతంత్ర మీడియా, న్యాయవ్యవస్థ స్వయం ప్రతిపత్తి, పారదర్శక పరిపాలన, పౌర హక్కుల రక్షణ ఇవన్నీ కలిసే ప్రజాస్వామ్యానికి జీవం పోస్తాయి. ఈ వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లితే, నామమాత్రంగా ఎన్నికలు జరిగినా ప్రజాస్వామ్య ఆత్మ బలహీనపడే ప్రమాదం ఉంటుంది. అందుకే అధికారంలో ఎవరు ఉన్నారు అన్నదాని కంటే...ఈ ప్రజాస్వామ్యంలో ఉన్న రాజ్యాంగ సంస్థలు, వ్యవస్థలు, వాటి లక్ష్యాలు , ఆదర్శాలు, విలువలు వాటి ఆచరణ ఎంత బలంగా ఉన్నాయన్నదే ముఖ్యమైన అంశాలు.

మన దేశంలో ఆర్థిక రంగంలో మరో గమనించదగిన పరిణామం సంపద కేంద్రీకరణ విపరీతమైన వేగంతో జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని పెద్ద కార్పొరేట్ సంస్థలు అనేక రంగాల్లో ఆధిపత్యం సాధిస్తున్నాయి. భారతదేశంలో కూడా టెలికాం, డిజిటల్ సేవలు, విమానయానం, ఈ-కామర్స్, ఇంధనం, మౌలిక వసతులు వంటి రంగాల్లో ఈ పెద్ద కంపెనీల ప్రభావం పెరుగుతోంది. పెద్ద పెట్టుబడులు అభివృద్ధికి అవసరమే అయినప్పటికీ, అదే సమయంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అవకాశాలు తగ్గిపోతే ఉపాధి, పోటీ, ఆవిష్కరణలు దెబ్బతింటాయి. భారతదేశంలో ఉపాధిలో అత్యధిక భాగం ఇప్పటికీ ఎంఎస్‌ఎంఈల ద్వారానే లభిస్తోంది. కాబట్టి వాటి బలోపేతం కేవలం ఆర్థిక అవసరం మాత్రమే కాదు, సామాజిక స్థిరత్వానికి కూడా కీలకం.

అసమానతలు పెరగడం మరో ప్రధాన సవాలు. ఆర్థిక వృద్ధి జరుగుతున్నప్పటికీ, సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైతే సామాజిక అసంతృప్తి పెరుగుతుంది. గ్రామీణ-పట్టణ, డిజిటల్-నాన్‌డిజిటల్, విద్యావంతులు-నైపుణ్యం లేనివారి మధ్య అంతరాలు మరింత విస్తరించే ప్రమాదం ఉంది. సంక్షేమ పథకాలు తక్షణ ఉపశమనం ఇవ్వగలవు. కానీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, స్థిరమైన ఉపాధి మాత్రమే శాశ్వత పరిష్కారం.

పట్టణీకరణ అనివార్యమైన పరిణామం. రాబోయే



దశాబ్దాల్లో కోట్లాది మంది గ్రామాల నుంచి పట్టణాలకు వలస వెళ్తారు. ఇది ఆర్థిక అవకాశాలను పెంచుతుంది. అదే సమయంలో కుటుంబ వ్యవస్థ, సామాజిక సంబంధాలు, అనుబంధాలు స్థానిక సంస్కృతిపై ప్రభావం చూపుతుంది. గతంలో పొరుగువారి మధ్య ఏర్పడిన స్నేహ పూర్వక ఆత్మీయతా సంబంధాల స్థానంలో ఇప్పుడు డిజిటల్ సంబంధాలు పెరుగుతున్నాయి. సోషల్ మీడియా మనుషులను కలుపుతున్నప్పటికీ, ప్రత్యక్ష మానవ సంబంధాలను పూర్తిగా భర్తీ చేయలేకపోతోంది. ఒంటరితనం, మానసిక ఒత్తిడి, సామాజిక వియోగం వంటి సమస్యలు కూడా పెరుగుతున్నాయి.

సాంకేతిక పరిజ్ఞానం మరో విప్లవాత్మక మార్పుకు దారి తీస్తోంది. కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్, రోబోటిక్స్ అనేక ఉద్యోగాల స్వరూపాన్ని మార్చనున్నాయి. కొత్త అవకాశాలు వస్తాయి. అదే సమయంలో సంప్రదాయ ఉద్యోగాలు తగ్గుతాయి. అందుకే జీవితాంతం నేర్చుకునే సంస్కృతి, నైపుణ్యాల నవీకరణ అత్యవసరమవుతుంది. భవిష్యత్తులో డిగ్రీ కంటే నేర్చుకునే సామర్థ్యానికే ఎక్కువ విలువ ఉంటుంది.

సాంస్కృతిక రంగంలో కూడా మార్పులు వేగంగా జరుగుతున్నాయి. ప్రతి సమాజానికి తన సంప్రదాయాలపై గౌరవం ఉండటం సహజం. కానీ సంప్రదాయాల పట్ల గౌరవం, శాస్త్రీయ దృక్పథాన్ని తిరస్కరించే స్థాయికి చేరకూడదు. విజ్ఞానం అనేది ప్రశ్నించే స్వభావంతో ముందుకు సాగుతుంది. విశ్వాసం వ్యక్తిగతమైనది; కానీ ప్రజా విధానాలు శాస్త్రీయ ఆధారాలపైనే నిర్మించబడాలి. పరిశోధన, హేతుబద్ధ ఆలోచన, విమర్శనాత్మక దృక్పథం బలహీనపడితే సమాజం సృజనాత్మక శక్తిని కోల్పోతుంది.

భాషా, మత, జాతి వైవిధ్యం భారతదేశపు గొప్ప సంపద. భిన్నత్వాన్ని బలహీనతగా కాకుండా బలంగా చూడగలిగినప్పుడే దేశ సమగ్రత మరింత బలపడుతుంది. ఒకే సంస్కృతి, ఒకే భాష, ఒకే ఆలోచన అందరికీ వర్తించదు. భారతదేశం బలం వైవిధ్యంలోనే ఉంది. రాజ్యాంగ విలువలు కూడా ఇదే సూత్రాన్ని ప్రతిపాదిస్తున్నాయి.

అయితే ఈ ధోరణులన్నీ అనివార్యంగా ప్రతికూల ఫలితాలకే దారి తీస్తాయని భావించడం కూడా సరైంది కాదు. చరిత్ర చెబుతున్న గొప్ప పాఠం ఏమిటంటే ... సమాజాలు తప్పులను సరిదిద్దుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రజలు చైతన్యవంతులైతే, ప్రభుత్వాలు జవాబుదారీతనంతో వ్యవహరిస్తే, స్వతంత్ర సంస్థలు బలంగా నిలిస్తే, ప్రజాస్వామ్యం తనను తాను పునరుద్ధరించుకోగలదు.

అందుకోసం కొన్ని ప్రాథమిక చర్యలు అవసరం. విద్యలో శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేయాలి. ప్రభుత్వ సంస్థల స్వతంత్రతను కాపాడాలి. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచే సంస్కరణలు చేపట్టాలి. చిన్న పరిశ్రమలకు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందించాలి. సంపద కేంద్రీకరణను నియంత్రించే పోటీ విధానాలను బలోపేతం చేయాలి. పట్టణాభివృద్ధిని మానవ కేంద్రితంగా రూపొందించాలి. మానసిక ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. ముఖ్యంగా పౌరులలో రాజ్యాంగ విలువలు, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత పెంపొందించాలి.

దేశ భవిష్యత్తు ముందే నిర్ణయించబడిన విధి కాదు. అది ప్రతి తరం తీసుకునే నిర్ణయాల ఫలితం. భయం, విభజన, అసమానతల దిశగా కూడా సమాజం వెళ్లవచ్చు; విజ్ఞానం, సమానత్వం, ప్రజాస్వామ్యం, మానవీయత దిశగా కూడా ప్రయాణించవచ్చు. ఏ మార్గాన్ని ఎంచుకోవాలన్నది కేవలం ప్రభుత్వాల ఒక్కటే నిర్ణయించటం సరి కాదు, ప్రతి పౌరుడికీ ఈ బాధ్యత ఉంటుంది. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే పౌర చైతన్యం, సమాన అవకాశాలను కల్పించే ఆర్థిక విధానాలు, శాస్త్రీయ ఆలోచనను పెంపొందించే విద్య, వైవిధ్యాన్ని గౌరవించే సంస్కృతి... ఈ నాలుగు కలిసి నడిచినప్పుడే భారతదేశ భవిష్యత్తు నిజంగా ఆశాజనకంగా మారుతుంది. సవాళ్లు ఎంత పెద్దవైనా, వాటిని ఎదుర్కొనే సామర్థ్యం భారత సమాజంలో ఉంది. అవసరమైంది భయంతో కాక, దూరదృష్టితో నిర్ణయాలు తీసుకునే నాయకత్వం; విభజనతో కాక, భాగస్వామ్యంతో ముందుకు సాగే పౌర సమాజం. అదే రాబోయే తరాలకు మనం అందించగల అత్యంత విలువైన వారసత్వం.

## నవాబు పేట్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం



**జనసైన్యం సిటి**

పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని చిగురుమామిడి మండలం నవాబు పేట్ గ్రామ సర్పంచ్ గుళ్ళ రజిత- రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల వారి హక్కుల పరిరక్షణకు, వివక్షతను రూపుమాపి ప్రజల్లో అవగాహన కల్పించడానికి భారతదేశంలో పౌర హక్కుల దినోత్సవం (Civil Rights Day) నిర్వహిస్తున్నారు,కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ సమానమే అనే భావనను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశ్యం , ఆర్టికల్ 17 లో పొందుపరిచిన హక్కులు కుల వివక్ష లేదా పౌర హక్కులకు భంగం వాటిల్లే సంఘటనలు జరగకుండా, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు...కులమతాలకు అతీతంగా అందరూ సమానమేనని, అంటరానితనం సామాజిక నేరమని చాటిచెబుతూ గ్రామ ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందించాలి, అలాగే కుల,మత వర్గ లింగ భేదాలు చూపించకుండా అందరూ సమానమనే భావనతో జీవించాలని, ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మన జిల్లా కలెక్టర్ గారికి , మండలం నుంచి వచ్చిన ప్రతి ఒక్క అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు , mpo కిరణ్ , GPO శ్రీనివాస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం రాజయ్య, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ చిగురుమామిడి మహేంద్ర రెడ్డి , ఉప సర్పంచ్ ఇనుగల శ్రీనివాస్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోయిన విజయ , గ్రామ ప్రజలు అంబేద్కర్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి



**జనసైన్యం సిటి**

జాతీయ బిసి సంక్షేమ సంఘం ఎంపీ ఆర్ కృష్ణ అన్న యొక్క ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఆర్ డి ఓ కార్యాలయాల ధర్నా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు ఆర్డీవో కి వినతి పత్రం అందజేయడం జరిగింది...స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది.. ఇంజనీరింగ్ ఫార్మసీ డిగ్రీ కళాశాలలు యజమాన్యాలు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వ కుండ. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తా ఉంటే.. ప్రభుత్వాలకు. కనీసం విద్యార్థుల పైన ఆలోచన లేకపోవడం. సిగ్గుమాలిన విషయం ఇది..దాదాపుగా ఎనిమిది వేల కోట్ల బడ్జెట్ను విడుదల చేయాలని లేకపోతే జులై 6 వా తేదీన బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షతన అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్ తో పాటు జిల్లా కార్యదర్శి దుబ్బాసి ప్రణీత్. సోషల్ మీడియా ఇన్చార్జ్ సమీర్. జిల్లా కన్వీనర్ సాయి యాదవ్. కరీంనగర్ జిల్లా కమిటీ మెంబర్ తిరుపతి. అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## నాయీబ్రాహ్మణ సేవాసంఘం ప్రధాన కార్యదర్శిగా తిప్పబత్తిని రాజేశం



**జనసైన్యం సిటి**

మంగళవారం రోజున మానకొండూర్ మండల నాయీబ్రాహ్మణ సేవాసంఘం మానకొండూర్ లో జిల్లా అధ్యక్షులు నీలం మొండయ్య నాయీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తులతో ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికల్లో నడిగోట్టు క్రాంతి నాయీ 29 ఓట్ల మెజార్టీతో అధ్యక్షులుగా గెలుపొందించారు. ప్రధాన కార్యదర్శిగా తిప్పబత్తిని రాజేశం నాయీ 12 ఓట్ల మెజారిటీతో గెలుపొందినారు. ఎన్నికల కార్యక్రమంలో మండలాల్లోని అన్ని గ్రామాల సంఘీయులు పాల్గొన్నారు.ఇట్టి ఎన్నికల సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల సంపత్ నాయీ,జిల్లా గౌరవ అధ్యక్షులు చౌదుర్తి లక్ష్మణ్ కుమార్ నాయీ,జిల్లా ఉపాధ్యక్షులు కొండూరి అంబదాసు నాయీ,నడిగొట్టు కనకయ్య నాయీ,జిల్లా కార్యదర్శి నిలిగొండ సదానందం నాయీ,జిల్లా సహాయ కార్యదర్శి నడిగొట్టు శ్రీనివాస్ నాయీ,శంకరపట్నం మండల అధ్యక్షులు తిప్పాబత్తిని నారాయణ నాయీ ,ప్రధాన కార్యదర్శి దుబ్బాక మహేష్ నాయీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మానకొండూర్ మండల నాయీ బ్రాహ్మణలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

## ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యాలను అధిగమించాలి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు వీలుగా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహనిర్మాణ సంస్థ అధికారులతో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపులు, ఇళ్ల మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారి వివరాలు, అందుకు గల కారణాలు వంటి తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా వాటిని అధిగమించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఇసుక, సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రి కొరత లేకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లించి, నిర్మాణం ఎక్కడా ఆగకుండా చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు సమన్వయంతో పని చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పెండింగ్లో ఉన్న ఇళ్లను వెంటనే గ్రౌండింగి చేయాలని ఆయన కోరారు. వివిధ స్థాయిలలో ఉన్న ఇళ్లను తదుపరి దశకు తీసుకెళ్లాలేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు సాంకేతిక సూచనలు అందించడంతో పాటు నిర్మాణ సామగ్రి లభ్యత, నిధుల విడుదల, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నిర్మాణాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వీవీ వరలక్ష్మి(మానకొండూర్), పి.అనిత (శంకరపట్నం), ఎన్.ఆర్.మల్సోత్ర(తిమ్మాపూర్), ఏ.శ్రీనివాస్ రెడ్డి (గన్నేరువరం),కె.ప్రవీణ్ (బెజ్జంకి), వై.శశికళ(ఇల్లంతకుంట), హౌసింగ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు పి.శ్రీలత, ముజాఫరుద్దీన్, అధికారులు టీఆర్ ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటరమణ, ఏ.కృష్ణప్రసాద్, ఆర్ అజయ్ కుమార్, ఊర్మిళ, ఖాజా ముజహీర్ అలీ, ఏ.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ డిపో ఏడీసీ దూస మనోహర్ సుజాతకు ఘన వీడ్కోలు



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) వేములవాడ డిపోలో అసిస్టెంట్ డిపో క్లర్క్ గా 39 సంవత్సరాల పాటు విశిష్ట సేవలందించిన దూస మనోహర్ సుజాత మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, దూస మనోహర్ విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు.పదవీ విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ప్రశాంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అల్వాల హనుమండ్లు, కొండ లక్ష్మణ్,చేట్టిపల్లి గణేష్,.ఎల్లం పరమేష్,చెన్న దేవేందర్,ఏల్ది గంగాధర్, మంచాల భూమేష్, అల్వాల సత్యనారాయణ,సామల శేఖర్,బాల దేవయ్య, నరేందర్లతో పాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొని దూస మనోహర్ సుజాతకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఎస్డబ్ల్యూయు ఐఎన్టియుసి జనరల్ బాడీ సమావేశం

**జనసైన్యం సిటి**




మంచిర్యాల్ ఆర్టీసీ డిపోలో SWU INTUC జనరల్ బాడీ సమావేశము స్థానిక ఈ బి ఫంక్షన్ హాల్ లో జరిగినది ఇట్టి సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లేశం మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్రహం రాష్ట్ర కమిటీ సభ్యులు కొమురన్న సంపత్ రాజేందర్ భీమేశ్వర్ రావు నాగరాజు హాజరైనారు ఇట్టి సమావేశంలో మంచిర్యాల్ డిపో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది డిపో అధ్యక్షులుగా తోట సత్తయ్య డిపో కార్యదర్శిగా సుదర్శన్ రెడ్డి గ్యారేజీ సెక్రటరీగా రామ్మూర్తి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది మిగతా కమిటీ సభ్యులను తదుపరి సమావేశంలో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది సమావేశంలో జక్కుల మల్లేశం గారు మాట్లాడు తు ఆర్టీసీలో గతంలో ఉన్నటువంటి యూనియన్లు వారి స్వార్థ ప్రయోజనాలకు కార్మికులను అయోమయంలో పెట్టి వారి స్వలాభం కోసం ప్రయత్నించగా గత్త ప్రభుత్వం చేయలేనటువంటి సమస్యలను ఈ ప్రభుత్వంలో చేస్తుందనే నమ్మకంతో ఈ యూనియన్ ముందుకెళ్తుంది అని అన్నారు ప్రభుత్వానికి మరియు ఆర్టీసీ కార్మికులకు మధ్య వర్తిత్వంగాబౌఖ INTUC యూనియన్ ఉండి కార్మిక సమస్యలను పరిష్కరించి మంచిర్యాల్ డిపోలో ప్రతి కార్మిక సమస్యలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని అన్నారు ఈ ప్రభుత్వము ఆర్టీసీలో గత ప్రభుత్వాలు చేయలైనటువంటి ఆర్టీసీ సమస్య ను ఈ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు.

## 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి షూటింగ్ చాంపియన్షిప్-2026



**జనసైన్యం సిటి**

ఇటీవల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 8 రోజుల పాటు సాగిన 2026 పోటీలు, తెలంగాణ 12 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్ రాష్ట్రస్థాయి రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 1260 మంది షూటర్లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్థానిక కరీంనగర్ లోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థిని సబ్ జూనియర్స్ గర్ల్స్ విభాగంలో 9వ తరగతి చదువుతున్న కె. హైద్రిక ఉత్తమ ప్రతిభ కనబర్చి రజత పతకము సాధించి, అక్టోబర్ నెలలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయినది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినిని చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి అభినందిస్తూ, పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనడం వల్ల పిల్లలో ఏకాగ్రత శక్తి పెరుగుతుందని, విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న రెడ్డి , ఉపాధ్యాయ బృందం మరియు ఇతర విద్యార్థులు ఎంపికైన విద్యార్థినిని అభినందించారు.

## కొనసాగుతున్న ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ




తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల పరిశీలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ కార్యక్రమం చురుగ్గా సాగుతుంది. బిఎల్వోలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎన్నిమరేషన్ పత్రాలను అందజేస్తున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ తిమ్మాపుర్, తిమ్మాపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్, ఇబ్రహీంపట్నం, కేశాపూర్ ,కోజన్ కోత్తుర్ గ్రామలలో 37 మంది బిఎల్వోలు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ఇన్యూమరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నారు.ప్రభుత్వం ముద్రించిన ఫార్మాట్లో కుటుంబ వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించి నమోదు చేస్తారు. అందులో 56 ప్రధాన ప్రశ్నలు,19 అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. పార్ట్-1, పార్ట్-2 కింద 8 పేజీల్లో ఆయా వివరాలను ఎన్యూమరేటర్లు నమోదు చేస్తారు. కాగా, ప్రతి ఒక్క కుటుంబ యజమాని ఎన్యుమరేటర్‌కు సరైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. కుటుంబ యజమాని ఎవరు?,ఆ ఇంట్లో ఉండే మొత్తం కుటుంబాలు ఎన్ని? అనే సమాచారం తెలియజేయాలి.ఈ సర్వేలో కిరాయిదారులు వారు ప్రస్తుతం ఉన్న ఇంట్లో కానీ, వారి స్వగ్రామంలో కానీ సర్వే చేయించుకోవచ్చు. ఉపాధి కొరకు వేరే ప్రాంతాల్లో ఉంటే నమ్మకస్థులు లేదా బంధువుల ద్వారా కుటుంబ వివరాలు ఎన్యుమరేటర్‌కు తెలపాల్సి ఉంటుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో బిఎల్వోల పనితీరును ఎప్పటికప్పుడు తాహసిల్దార్ వరప్రసాద్ పరిశీలిస్తు, ఎప్పటికప్పుడు బి ఎల్ ఓ లకు పలు సూచనలు అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో 96% ఇన్యుమరేషన్ పత్రాల పంపిణీ పూర్తయినట్లు తాహసిల్దార్ తెలిపారు.

## మొలంగూర్‌ను పవిత్ర పర్యాటన కేంద్రముగా ప్రకటించాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొర్ల కొమురయ్య యాదవ్

శంకరపట్నం: జన సైన్యం

పవిత్ర జలముగా రాష్ట్ర రాజధాని రాక పేరుపొందిన మొలంగూర్ గ్రామంలోని గ్రామంలోని దూది బావి మంచినీరు రోజు కొన్ని వేల మంది త్రాగునీరు ఫిల్టర్ నీరు కన్నా పలుచగా ఉండును కనుక ప్రజలు తాగుతున్నారు మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని ఈ నీరు తాగితే ఇక్కడి ప్రజల నమ్మకం గుట్ట కిలమీదికి మెట్ల దారిన పోయి గండ దీపాలు వెలిగించుట ఆనవాయితీ గుట్ట కింద హిందూ ముస్లిం ఉర్సు కార్యక్రమం దైవదర్శనము ఆంజనేయ స్వామి విగ్రహములు ఉన్నాయి కానీ గుళ్ళు నిర్మించాలి పవిత్ర పర్యటన కేంద్రముగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అభివృద్ధి పరచాలని ఎందరో రాజులు పరిపాలించిన గడిగోడలు మిద్దెలు కోటాలు కోనేరులు కలిగినటువంటి ప్రాంతం ఇది శత్రువుల రాజుల రానీయకుండా గడి గోడలు రాతి దర్వాజలు నిర్మించినటువంటి స్థలము కన్నులకు విందైన మర్రి తదితర పెద్ద వృక్షములు కలిగిన ప్రాంతం ఇది దీనిని అభివృద్ధి పరచాలని కోరుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి.



## తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే వరకు విశ్రమించొద్దు



:బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్.

**జనసైన్యం సిటి**

హైదరాబాద్ లోని ఘటకేసర్ రాక్ కన్వెన్షన్‌లో మంగళవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరై తెలంగాణలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యచరణ పై దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి పలవురు పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశ విరామం సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్....... మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి లను బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు మర్యాద పూర్వకంగా పరిచయం చేశారు. జాతీయ అధ్యక్షులు నితిన్ నభీన్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుకు శాలువాలు కప్పి ప్రత్యేకంగా అభినందించారు. మరోవైపు బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ను కూడా కరీంనగర్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుల సమష్టి కృషిని సునీల్ బన్సల్ అభినందించారు. అనంతరం తమను శాలువాతో సత్కరించిన జాతీయ అధ్యక్షులు నితిన్ నభీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ కు మేయర్, డిప్యూటీ మేయర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్బంగా జాతీయ అధ్యక్షులు నితిన్ నభీన్ మాట్లాడుతూ... మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావుతో పాటు జిల్లా అధ్యక్షులు కృష్ణా రెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, పలువురు పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ దొంగ హమీల పై పోరాడాలని... డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని సూచించారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే వరకు విశ్రమించకుండా పని చేయాలని సూచించారు. ?కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ...తెలంగాణ ప్రజలకు మోసపూరిత, దొంగ హామీలు ఇచ్చి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన పార్టీని గద్దె దించే వరకు పోరాడాలన్నారు. ఏమరపాటుగా ఉండకుండా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బీజేపీ గెలుపు కోసం పనిచేస్తూ ప్రజా మద్దతు కూడగట్టాలని సూచించారు. ఇదే సమయంలో కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలకవర్గానికి మద్దతు తెలిపి, అధికారం కట్టబెట్టిన నగర ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో బారతీయ జనతా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.



**జనసైన్యం సిటి**

రాష్ట్రంలోని అన్ని రంగాల హమాలి కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కరీంనగర్ జిల్లాఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్. చేశారు. మంగళవారం కరీంనగర్ జిల్లా ఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో నగరంలోని గంజ్ లో ఏఐటియుసి రాష్ట్ర నాలుగో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలి కార్మికులకు పని భద్రత లేకుండా వ్యాపారులు పెట్టే ఆంక్షలు వల్ల పని భద్రత కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని తక్కువ కూలికి ఇతర రాష్ట్రాల కార్మికులకు పని కల్పించడం వల్ల స్థానికంగా ఉన్నటువంటి హమాలి కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. లారీలు దించేటప్పుడు అనేకమైనటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీరికి ప్రమాద బీమా సౌకర్యం, పీఎఫ్ సౌకర్యం కల్పించే విధంగా కార్మిక శాఖ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం హమాలి కార్మికుల సంక్షేమం కోసం పని భద్రతతో పాటు వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని దీనిపైన ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలో హమాలి కార్మికుల సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందని రానున్న రోజులలో ఆందోళన కార్యక్రమాలు భవిష్యత్తులో చేపడతామని సెప్టెంబర్ 6,7,8 తేదీలలో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభల్లో కరీంనగర్ లోని ఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐరన్ అండ్ హార్డ్ వేర్ హమాలి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జక్కుల ఆగయ్య ఉపాధ్యక్షులు చింతనిప్పుల సాయిలు హమాలీ కార్మికులు పెంచాల సంపత్, కొమ్మ వెంకటేష్, జక్కుల రాములు, కూకట్ల సంపత్, కొట్టే సంపత్, శీలం మధునయ్య,తాని శ్రీనివాస్, బండారి మల్లికార్జున్ తదితరులుపాల్గొన్నారు.

# కన్న కృష్ణకు ఘన సత్కారం

కరీంనగర్ నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులుగా నూతనంగా నియామకమైన జిల్లా యోగా సంఘం ఉపాధ్యక్షులు కన్న కృష్ణను మంగళవారం ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం ప్యాట్రన్, మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కన్న కృష్ణ నగర పాలక సంస్థకు కో ఆప్షన్ సభ్యుడిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ కన్న కృష్ణ సామాజిక, క్రీడా రంగాలలో అందిస్తున్న సేవలు అభినందనీయమని, కో ఆప్షన్ సభ్యుడిగా ఆయన నియామకం కరీంనగర్ నగర క్రీడా రంగానికి, నగర అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, ప్రముఖ వైద్యులు రాజభాస్కర్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.






## ఘనంగా రేపాక జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పదవి విరమణ కార్యక్రమం




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని రేపాక గ్రామములో ఉన్న zphs పాఠశాల లో నిన్నటి రోజు ప్రధానోపాధ్యాయురాలు రేవతి దేవి పదవి విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ చెప్యాల శ్రీనివాస్ అలాగే మండలములోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలాగే రేపాక గ్రామ సర్పంచ్ కథా మల్లేశం.. గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ కోదాని మహేశ్ మరియు గ్రామ ప్రజలు తల్లి దండ్రులు పాల్గొన్నారు...ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం అని కానీ ఉద్యోగం చేసే సమయం లో వారు పిల్లలకు తమ పిల్లల లాగే విద్యను బోధించి ఒక ఉన్నత స్థాయిలో తీసుకురావాలనే సంకల్పంతో గత 2023సంవత్సరంలో మానకొండూరు నుండి రేపాక గ్రామములో నీ zphs పాఠశాల కు వచ్చి మూడు సంవత్సరాల లో పాఠశాలను ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రేవతి దేవి గారికి ధన్యవాదాలు తెలిపారు.. iit ...ssc జిల్లాలో నే ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ప్రధానోపాధ్యురాలు గారికి ప్రత్యేకంగా పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా పదవి విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయురాలు రేవతి దేవి మాట్లాడుతూ నాకు పదవి పొందినప్పుడు ఉన్న ఆనందం పదవి విరమణ చేయనున్న సందర్భంగా కూడా ఒక ఆనందం కలిగి ఉన్నానని పాఠశాల లో ఉన్న విద్యార్థులు వారి తల్లి దండ్రులు మరియు ముక్యంగా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాకు మంచి తోడ్పాటు వల్లే ఈ రోజు రేపాక గ్రామము లో ఉన్న zphs పాఠశాల నుండి ఉత్తమ విద్యార్థులను తయారు చేయడం జరిగింది అని ఈ లాగే పిల్లలు మంచి ఫలితాలు సాధించడం జరగాలని మనస్పూర్తిగా కోరుకుంటు మీకు ఎలాంటి సమస్య వచ్చిన మాకు తెలుపలని నావంతు సహకారం అందిస్తామని ...ఇది వరకు కూడా మా అమ్మాయి అల్లుడు పాఠశాలకు సహాయం చేయడం జరిగింది కాబట్టి నాకు ఒక్క పదవి మాత్రం విరమణ చేయడం జరుగుతుంది కానీ మీనుండి మీ ఆప్యాయత దూరం కాదని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి ఘటనలో మృతుల కుటుంబాలకు తక్షణ న్యాయం చేయాలి

**జనసైన్యం సిటి**



సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో 54 మంది కార్మికులు మృతి చెందడం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక విషాదకరమైన సంఘటన అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు.ఉపాధి కోసం వలస వచ్చి పనిచేస్తున్న పేద కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం, సంబంధిత సంస్థ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని ఆరోపించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల పరిహారాన్ని వెంటనే అందించాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు సిగాచి ఘటన నిదర్శనమని అన్నారు. ఇకనైనా కెసిఆర్ హరీష్ రావు లను విమర్శించడం మానుకొని ప్రజాపాల పైన మంచి సాగించాలని ఏదేవ చేశారు.

# హరిత విప్లవ వీరుడు

(జూలై 1 (1937 )పద్మశ్రీ వనజీవి రామయ్య 89 వ జన్మదినం)



చేతిలో విత్తనం గుండెలో ఆశయం
మట్టిని నమ్ముకున్న మహోన్నత
జీవితం ధరిపెల్లి రామయ్యది
తన బాల్యంలో టీచర్ మల్లేశం
చెప్పిన మొక్కల పెంపకం లాభాలు
అనే పాఠం ఆయన మనసుపై
బలమైన ముద్రవేసింది
సైకిల్ చక్రాలపై తిరిగి అడవుల్లో
చెట్లు నాటిన హరిత విప్లవ
వీరుడు పద్మశ్రీ వనజీవి రామయ్య
సైకిల్ హ్యాండిల్ కు తగిలించిన
పచ్చని సంచే డిల్లీ పీఠాన్ని
కదిలించిన ఒక విప్లవ కేతనం
ధరణికి పచ్చని కోట కట్టడమే
లక్ష్యంగా జేబు నిండా విత్తనాలు
పర్యావరణ రక్షణే లక్ష్యంగా
నువ్వు నడిచిన దారులు
నేడు పచ్చని వనాలు
ఎండమావుల లాంటి
సమాజంలో నువ్వో చల్లని నీడవు
పదవుల కోసం కాక
పర్యావరణం కోసంబతికావు
చేతికి మట్టి అంటితేనే కదా
ముద్ద నోట్లోకి వెళ్ళేది
మొక్కకు నీరు పోస్తేనే కదా
మనిషికి ఊపిరి అందేది
అని నినదించిన ప్రకృతి ప్రేమికులు
నెత్తిన ఎండకాస్తున్న
అడుగులు ఆగలేదు
ఎవరు ఏమనుకున్నా
నీసంకల్పం మారలేదు
కోట్లాది మొక్కలను నాటిన
నీచేతులకు ధన్యవాదాలు
ప్రతి మొక్కలోనూ
నీప్రాణాన్ని చూశావు
భావితరాలకు బతుకు
దెరువు నిచ్చావు
కోట్లాది వృక్షాల రూపంలో
నీవే జీవించి ఉంటావు
నువ్వు చేసిన పచ్చటిసంతకానికి
వందనాలు పద్మశ్రీ పురస్కారమే
నీనిరాడంబరతకు దాసోహమంది
నువ్వు నాటిన ప్రతి వృక్షం నీకీర్తినే
పాడుతుంది శ్వాస ఉన్నంతవరకు
వనమే నీప్రపంచం నువ్వుచూపిన
బాటలో సాగాలి మాపయనం

భావితరాలకుఆక్సిజన్అందించిన
అమృత మూర్తివి ఈ నేల తల్లి
గర్వించే, నిరుపమానకీర్తివి
ఓవనజీవి నీజయంతి వేళ
ఈ నేల గుండెల్లో ఎప్పటికీ
నిలిచే ఉంటావు
తలపై వృక్షో రక్షిత రక్షితః
అనే హరితకిరీటం
అదే నీ జీవితానికి
పరమార్థమైన నినాదం
అవార్డులను అందుకున్న ఆదర్శ
పర్యావరణ వేత్త వంజీవివి నీవు
సేవా అవార్డ్ (1995) వన మిత్ర
పురస్కారం (2005) నేషనల్ ఇన్నోవేషన్అవార్డ్(2015)
పద్మశ్రీ అవార్డు (2017)
స్వచ్ఛంద కృషికి దాసోహమన్న
జాతీయ పురస్కారాలు
డిల్లీ రాష్ట్రపతి భవన్లో పద్మశ్రీ
అవార్డ్ అందుకుంటున్న వేళ
కోటి వృక్షాల శ్వాసనీగుండెల్లో
ప్రతిధ్వనించింది గౌరవ డాక్టరేట్
అందుకున్నపుడు మట్టి వాసనే
నీశ్వాసగా మార్చుకున్నావు
మూడుఎకరాల సొంత బూమిని
సైతం అమ్మి విత్తనాలు కొన్న
గొప్ప త్యాగశీలివి నీవు

నీనిరడంభరత అవార్డులకే
గొప్ప గౌరవాన్నిచ్చింది
నిజమైన పద్మశ్రీవి నువ్వు
ఈనేలకన్న పచ్చని నిధివి నువ్వు
ఇవే నీకు మా అక్షర నివాళులు
పచ్చని అడవులు ప్రకృతి రక్షణే
రామయ్య గారికి నిజమైన నివాళి
ప్రకృతిని రక్షిద్దాం ప్రజా ప్రగతిని
సాధిద్దామని ప్రతిజ్ఞ చేద్దాం



నేదునూరి కనకయ్య

# ప్రజా ప్రయోజనం మరిచిన పాలనా వ్యవస్థ



**వడ్డేపల్లి మల్లేశం**


**ఉచిత విద్య అందించలేని అసమర్థత. ఫీజు బకాయిల వసూలుకు విద్యార్థుల వెంట కళాశాల యాజమాన్యాలులి చోద్యం చూస్తున్న ప్రభుత్వంలి హైకోర్టు మందలించినా పరిష్కారం లేదా?**

ప్రాథమిక తరగతుల నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు ప్రభుత్వ విద్యా సంస్థలకు సమాంతరంగా ప్రైవేటు సంస్థల పెంచి పోషించిన ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న విషమ పరిస్థితిని గమనించక చోద్యం చూస్తున్నది. హైస్కూల్ స్థాయి వరకు 60 లక్షలు ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల సంఖ్యలో 60 శాతానికి పైగా విద్యార్థులు ప్రైవేట్లో అభ్యసిస్తుంటే పేద వర్గాలకు చెందిన మిగతా విద్యార్థులు మాత్రం ప్రభుత్వ సంస్థల్లో అరకొర వసతుల మధ్యన విద్యను అభ్యసిస్తున్న విషయాన్ని ప్రజలు పాలకులు గమనించాలి. పిల్లల మనోవికాసానికి దారి చూపవలసిన ప్రభుత్వం విద్యా విధానశీ లో వివక్షత చూపి ప్రభుత్వ విద్యకు సమాంతరంగా ప్రైవేటు విద్యను సృష్టించి మొక్కుబడి వసతులతో ప్రభుత్వ విద్యను కొనసాగిస్తే దాని పరిణామం రెండు వర్గాల మధ్యన అసమానతలు అంతరాలను పెంచి పోషించడమే కదా!

హైదరాబాదు తో సహా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయి వరకు ప్రైవేటు విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న ఫీజు భారతదేశంలోనే ఎక్కువగా ఉండడం విచారకరం. ఈ విషయాన్ని స్వయంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలా లేదు. కార్మికులు చేతివృత్తుల వాళ్ళు వ్యవసాయ రంగంలో మాదిరిగానే ప్రైవేటు రంగంలో విద్యను అభ్యసిస్తున్నటువంటి పిల్లల తల్లిదండ్రులు అప్పుల పాలై విధిలేని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దయనీయ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించకపోతే ఎలా? ఈ విషమ పరిస్థితికి పరిష్కారం విద్య ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని ప్రైవేట్ రంగంలో నిషేధించాలని ఆకునూరు మురళి గారితో సహా అనేకమంది మేధావులు బుద్ధి జీవులు ప్రభుత్వానికి సూచించినప్పటికీ బాధ్యత మరిచిన ప్రభుత్వం ప్రైవేటు వర్గాన్ని మాత్రమే పెంచి ప్రభుత్వ రంగం పైన సవతి తల్లి ప్రేమ చూపడశీ లో భాగమే ఇవ్వాలా రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం, యాజమాన్యాలు కోర్టుకు వెళ్లడం, కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించడం, చదువు అయోమయంలో పడడాన్ని గమనించాలి.

**ఉన్నత విద్యలో గందరగోళ పరిస్థితులు**

టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఐదు ప్రైవేటు రంగంలో విశ్వవిద్యాలయాలను స్థాపించి ఉన్నత విద్యను కూడా అభాసుపాలు చేసిన సంగతి మనకు తెలుసు. అదే కాలంలో ప్రైవేటు రంగంలో ఇష్టారాజ్యంగా ఫీజు వసూల్ చేసినా అడ్డుకోని కారణం వల్ల భారతదేశంలో హైయెస్ట్ ఫీజు వసూలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మిగిలిపోయినదంటే సిగ్గుపడాల్సినదే .డిగ్రీ ఇంజనీరింగ్ ప్రైవేట్ కళాశాలలకు





సంబంధించిన యాజమాన్యాలు తన విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ కోసం 89 ప్రైవేట్ ఇంజనీరింగ్ మిగతా విద్యాసంస్థల వాళ్లు కోర్టును ఆశ్రయించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వశీ చెల్లించేలాగా ఆదేశించాలని, విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయ రాదాంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 7పైన స్టే విధించాలని కోరడం జరిగింది. ఈ పరిస్థితుల్లో" కాలేజీ యాజమాన్యాలకు విద్యార్థుల ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించదు విద్యార్థుల నుంచి వసూలు చేసుకోనివ్వదు ఈ పరిస్థితులలో ప్రైవేటు కాలేజీలు ఎలా మనగడ సాగిస్తాయి? కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఎలా ఇస్తారు? అని బుధవారం 24 జూన్2026న జరిగిన కోర్టు విచారణలో హైకోర్టు ప్రభుత్వాన్ని నిలదీయడం ఆసక్తిగా మారింది. ఇప్పటివరకు కళాశాలకు విద్యార్థులు బకాయి ఉన్న డబ్బు ఎప్పటిలోగా చెల్లిస్తారని భవిష్యత్తులో ప్రభుత్వం అమలు తలపెట్టిన నేరుగా విద్యార్థి ఖాతాల్లో ఫీజులు జమ చేసే విధానం పై స్పష్టత ఇవ్వాలని హైకోర్టు ఆదేశించినట్లు తెలుస్తున్నది.

**విద్యపై నిర్లక్ష్యం అప్రజాస్వామికం:-**

ప్రభుత్వానికి చిత్తశుద్ధి సత్తా ఉంటే విద్యా వ్యవస్థను ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలి

లేని పరిస్థితిలో పేద మధ్యతరగతి విద్యార్థులకు వారి ఫీజును ప్రభుత్వమే భరించడం ద్వారా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ఫీజు రియంబర్స్మెంట్ పేరుతో సంవత్సరాలు గడిచిపోయిన ప్రైవేటు కళాశాలలకు చెల్లించని కారణంగా హైకోర్టు ఆదేశించవలసి రావడం అంటే మన విద్యా వ్యవస్థ ఎంత లోప భూయిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫీజు చెల్లింపులు ఆలస్యం అవుతున్న దృష్ట్యా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చు అని హైకోర్టు ఆదేశిస్తే దానికి భిన్నంగా ప్రభుత్వం ఉత్తరువు 7 ద్వారా విద్యార్థుల నుండి వసూలు చేయరాదని ఇచ్చిన ఉత్తరుపైన హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ కూడా ప్రభుత్వం చెల్లించడం లేదు. విద్యార్థుల నుండి వసూలు చేసుకునే అవకాశం కల్పించలేదు ఇది సందిగ్ధమైన విచిత్ర పరిస్థితి. బాధ్యతాయుతమైన వ్యవస్థకు సామాజిక పరిణామ క్రమానికి మూలమైన విషయాన్ని ప్రభుత్వాలు ఇంత చులకనగా చూడడం అంటే తమ వర్గాన్ని పెంచి పోషించడమే కానీ పేద వర్గాల పట్ల సామాజిక బాధ్యతను విస్మరిస్తే ఇది ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుంది? విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయరాదని ప్రభుత్వం జారీ చేసిన జీవో 7 కోర్టు స్టే విధించినప్పటికీ తిరిగి ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా విద్యార్థుల నుండి వసూలు చేయవద్దని ఆదేశాలు జారీ చేసినది అంటే ఇది యుద్ధ వాతావరణము తలపిస్తున్నది. చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వమైతే విద్యార్థుల యొక్క యోగక్షేమాలను గుర్తించి భవిష్యత్తును ఆలోచించి వారి ఫీజు బకాయిలను చెల్లించడం ద్వారా స్పష్టతనివ్వాల్సి ఉంది. ఒకవేళ భవిష్యత్తులో ఏ రకంగా చెల్లుబాటు చేస్తారో ఆలోచించి విధానపరమైన నిర్ణయం తీసుకొని ప్రకటిస్తే బాగుంటుంది కానీ విద్యా సంవత్సరం ముగింపు ప్రారంభంలో విద్యార్థులను ఈ రకంగా వంచనకు గురి చేయడం అంటే ప్రభుత్వం తన సామాజిక బాధ్యతను విస్మరించడమే. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం, కోర్టులు ఆదేశాలు ఇవ్వడం, విద్యార్థులు మాత్రం ఆందోళనకు గురికావడం అంటే ప్రభుత్వ మనుగడ గురించి ఆలోచించవలసిన సందిగ్ధ పరిస్థితి ఇది. ఎలాగూ పేద వర్గాలకు ఉచిత విద్యను అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు అలాంటప్పుడు ప్రైవేటు విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్నటువంటి విద్యా వ్యవస్థ కుంటి నడకన సా గకుండా నిధులను మంజూరు చేసి తన స్పష్టతను ప్రభుత్వం ప్రకటించుకోవాల్సిన అవసరం ఉంది. కోర్టు వాయిదాలు ప్రభుత్వం గడువు కోరడం అనేది ఇక్కడ సమస్య కాదు. విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో విఫలమైన ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన హామీని నిర్వహించలేని దుస్థితిలో అంగీకరించిన మేరకైనా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రైవేటు కళాశాలలకు చెల్లించి తన చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉంది. నిజమైన ప్రజా ప్రభుత్వం అని సమర్థించు కోదలచుకుంటే ఒకటవ తరగతి నుండి విశ్వవిద్యాలయ స్థాయి వరకు యావత్తు విద్యను ప్రభుత్వ రంగంలోనే నిర్వహించడం ద్వారా నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టాలి. కానీ మూస పద్ధతిలో అదే ప్రైవేటు వ్యవస్థను పోషించే విధానంలో కొనసాగుతూ మా పోటీ అంతా ప్రపంచముతోని అని చెప్పడం అంటే సమయోచితంగా లేదు.



## ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల కొత్త ప్రిన్సిపాల్‌గా డా. పి. ఇందిరాదేవి



**జనసైన్యం సిటి**

జగిత్యాల: ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల, జగిత్యాలలో నూతన ప్రిన్సిపాల్‌గా డా. పి. ఇందిరాదేవి నేడు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ పదవీ విరమణ సందర్భంగా ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పదవీ విరమణ పొందుతున్న ప్రొఫెసర్ ఏ. అశోక్ మరియు బి. ప్రభులకు ఘనంగా అభినందనలు తెలియజేసి, వారి భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరాదేవి మాట్లాడుతూ, 60 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కళాశాల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉత్తమ అవకాశాలు అందేలా అధ్యాపకులు, సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ, తన సేవా కాలంలో కళాశాల అభివృద్ధికి సహకరించిన అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డా. పి. రాజు, డా. జి.వి.ఆర్. సాయి మధుకర్, ఏ. గోవర్ధన్, కె. సురేందర్, కె. శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది బి. ప్రభు, నీరజ, లక్ష్మణ్, పెద్దిరాజం, గంగారాజు, ముజాహిద్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రొఫెసర్ ఏ. అశోక్, బి. ప్రభు కుటుంబ సభ్యులు, మిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల అభివృద్ధికి నూతన ప్రిన్సిపాల్ నాయకత్వం మరింత దోహదపడుతుందని అధ్యాపకులు, సిబ్బంది ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్‌పాఠశాలలో “అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్” పోస్టర్ డ్రాయింగ్ పోటీ ప్రారంభం



**జనసైన్యం సిటి**

పర్యావరణ పరిరక్షణపై చిన్నారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137 - A, కరీంనగర్ మరియు వాసుదేవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న “అలయన్స్ గ్రీన్ పోస్టర్ అవార్డ్స్” పోస్టర్ డ్రాయింగ్ పోటీని శ్రీ సరస్వతి శిశు మందిర్ (CBSE) పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ ఏడాది అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా “ప్రకృతి ప్రేరణ - మన భవిష్యత్తు కోసం వాతావరణం” (Inspired by Nature for Climate for Our Future) అనే అంశాన్ని ప్రకటించి, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని విద్యార్థుల్లో సృజనాత్మకత ద్వారా విస్తరించేందుకు ఈ పోటీని నిర్వహిస్తోంది.

పోటీలో రెండు వయో విభాగాల్లో విద్యార్థులు పాల్గొనవచ్చు.

మొదటి విభాగం: 4-8 సంవత్సరాలు

రెండో విభాగం: 9-13 సంవత్సరాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులందరూ ఈ పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. పోటీకి సంబంధించిన పోస్టర్లను జూలై 13వ తేదీలోపు అలయన్స్ జిల్లా గవర్నర్ కార్యాలయానికి సమర్పించాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన ఉత్తమ చిత్రాలను అంతర్జాతీయ స్థాయి పోటీలకు పంపించనున్నారు.

విజేతలకు నగదు బహుమతులు:

మొదటి బహుమతి - 25,000, రెండో బహుమతి - 15,000, మూడో బహుమతి - 5,000

ఈ సందర్భంగా డాక్టర్ ఎలగండుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎంపికైన ఉత్తమ చిత్రాలు Alliance International MagazineýË ప్రచురించబడే అవకాశం ఉందన్నారు. ప్రకృతి మనకు ప్రసాదించిన గాలి, నీరు, అడవులు, భూమి వంటి సహజ సంపదలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ చిత్రాల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని సమాజానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య (Way Homeocare), జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, కుమారస్వామి, నాగేశ్వర్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, అల్లాడి ఆనంద్ కుమార్, సాగర్ రెడ్డి, అచీవర్స్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ గుగ్గిలాపు రమేష్, గుజ్జ శ్రీనివాస్, శ్రీ సరస్వతి శిశు మందిర్ (CBSE) పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ రణధీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వాసానికి గాయం



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్.

అయోధ్య రామమందిరం కేవలం ఒక ఆలయం కాదు. కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి, దశాబ్దాల ఉద్యమానికి, సాంస్కృతిక భావోద్వేగానికి ప్రతీక. అలాంటి పవిత్ర స్థలంలో భక్తులు సమర్పించిన హుండీ నగదు, బంగారం, వెండి, ఆభరణాల దుర్వినియోగం లేదా దొంగతనం జరిగిందనే ఆరోపణలు వెలుగులోకి రావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఇది కేవలం ఒక క్రిమినల్ కేసు కాదు; ప్రజల విశ్వాసం, మత సంస్థల పారదర్శకత, అధికార వ్యవస్థల జవాబుదారీతనంపై నిలిచిన ప్రశ్న.

ఇటీవల నమోదైన కేసుల ప్రకారం, ఆలయ విరాళాల నిర్వహణలో భాగమైన ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ప్రాథమిక నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు వార్తలు వెల్లడించాయి. కొంత నగదు కూడా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. దర్యాప్తులో నగదు లెక్కింపు విధానాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ఉద్యోగుల నియామకాలు, హుండీల భద్రత వంటి అంశాల్లో తీవ్రమైన లోపాలు బయటపడ్డాయని పలు జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి.

అయితే ప్రజల్లో ఎక్కువ చర్చకు దారి తీసింది దొంగతనం ఆరోపణల కంటే దర్యాప్తు దిశ. అత్యంత భద్రతా వలయంలో ఉండే రామమందిరంలో, వందలాది సీసీటీవీ కెమెరాలు, కఠిన నియంత్రణలు, బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థలు ఉన్నప్పుడు కేవలం కొంతమంది ఉద్యోగులు లేదా నగదు లెక్కించే సిబ్బంది మాత్రమే ఈ స్థాయి అవకతవకలకు పాల్పడగలరా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి ఉన్నతస్థాయి వ్యక్తులపై అభియోగాలు రుజువు కాలేదు. కానీ ప్రజల్లో అనుమానాలు మాత్రం కొనసాగుతున్నాయి. అవి నిజమా కాదా అన్నది కోర్టులు, దర్యాప్తు సంస్థలే తేల్చాలి. కానీ ఈ అనుమానాలు ఎందుకు ఉద్భవిస్తున్నాయో కూడా అర్థం చేసుకోవాలి.

దర్యాప్తులో కొందరు ట్రస్ట్ సభ్యులు, ముఖ్య బాధ్యతలలో ఉన్న వ్యక్తులు రాజీనామా చేసినట్లు వార్తలు వచ్చాయి. ట్రస్ట్ స్వయంగా “నిష్పక్షపాత దర్యాప్తుకు సహకరిస్తాం” అని ప్రకటించింది. ఈ పరిణామాలు వ్యవహారం సాధారణ పరిపాలనా లోపం కాదనే సంకేతాన్ని ఇస్తున్నాయి.

ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఆరోపణలు, అనుమానాలు, రాజకీయ వ్యాఖ్యలు ఒకటి; నిరూపితమైన వాస్తవాలు మరొకటి. ప్రతిపక్ష నాయకులు ఈ అంశాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. కొందరు దీనిని హిందూ సమాజానికి జరిగిన మోసంగా అభివర్ణిస్తుండగా, మరికొందరు ప్రభుత్వ పర్యవేక్షణ వైఫల్యంగా చిత్రీకరిస్తున్నారు. కానీ రాజకీయ విమర్శలతోనే సత్యం తేలిపోదు. అదే సమయంలో అధికారిక ప్రకటనలతోనే ప్రజల అనుమానాలు కూడా తొలగిపోవు.



దేశీయ, అంతర్జాతీయ మీడియా ఈ వ్యవహారాన్ని కేవలం దొంగతనం కేసుగా కాకుండా “పారదర్శకత సంక్షోభం”గా చూస్తోంది. ఎందుకంటే అయోధ్య రామమందిరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మతపరమైన ప్రాజెక్టు. కోట్లాది రూపాయల విరాళాలు ప్రతిరోజూ వస్తున్న నేపథ్యంలో వాటి నిర్వహణపై అత్యున్నత ప్రమాణాల పారదర్శకత అవసరం. విరాళాల లెక్కింపు, బ్యాంకులకు బదిలీ, ఆభరణాల రికార్డింగ్, ఆడిట్ వ్యవస్థలు అన్నీ ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉండాలి.

సోషల్ మీడియా, రెడ్డిట్ వంటి వేదికలలో అయితే మరింత తీవ్రమైన ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఇది కేవలం దిగువస్థాయి ఉద్యోగుల పని కాదని, మరింత విస్తృతమైన బాధ్యతా వైఫల్యం ఉండవచ్చని వాదిస్తున్నారు. మరికొందరు దర్యాప్తు పూర్తి కాకముందే పెద్ద ఎత్తున రాజకీయ నిర్ధారణలకు వస్తున్నారు. అయితే సోషల్ మీడియా వ్యాఖ్యలను నిర్ధారిత సాక్ష్యాలుగా పరిగణించలేమని గుర్తుంచుకోవాలి. అవి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించవచ్చు గానీ, న్యాయపరమైన సత్యాన్ని కాదు.

ఈ సంఘటన మరో పెద్ద ప్రశ్నను లేవనెత్తుతోంది. భారతదేశంలోని దేవాలయాలు, మఠాలు, చర్చిలు, మసీదులు, గురుద్వారాలు వంటి మత సంస్థల ఆర్థిక నిర్వహణ ఎంత పారదర్శకంగా ఉంది? భక్తుల విరాళాలు ఎలా వినియోగించబడుతున్నాయి? వార్షిక ఆడిట్ నివేదికలు ఎంతవరకు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి? మతం పేరుతో నడిచే సంస్థలు ప్రజా విశ్వాసాన్ని పొందుతున్నప్పుడు, వాటి జవాబుదారీతనం కూడా అంతే స్థాయిలో ఉండాలి.

రామమందిరం వంటి అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థ విషయంలో ఈ ప్రమాణాలు మరింత కఠినంగా ఉండాలి. ఎందుకంటే ఇది కేవలం ఒక మత సంస్థ మాత్రమే కాదు; దేశ రాజకీయాలు, సంస్కృతి, చరిత్ర, సామాజిక భావోద్వేగాలతో ముడిపడి ఉన్న చిహ్నం. అందువల్ల చిన్న లోపం కూడా పెద్ద సంక్షోభంగా మారుతుంది.

ఈ వివాదంలో అత్యంత బాధాకరమైన అంశం ఏమిటంటే, భక్తులు సమర్పించిన ప్రతి రూపాయి వెనుక ఒక విశ్వాసం ఉంటుంది. కొందరు తమ సంపాదనలో భాగం ఇస్తారు. కొందరు జీవితకాల పొదుపులను సమర్పిస్తారు. మరికొందరు భక్తి భావంతో బంగారం, వెండి, ఆభరణాలు అందిస్తారు. అలాంటి విరాళాల నిర్వహణలో అవకతవకల ఆరోపణలు రావడం ఆర్థిక నష్టానికి మించిన నైతిక నష్టం.

కాబట్టి ఈ వ్యవహారంలో అసలు అవసరం రాజకీయ ఆరోపణలు కాదు, సంపూర్ణ సత్యావిష్కరణ. అరెస్టయిన వ్యక్తులు మాత్రమే బాధ్యులా? లేక పర్యవేక్షణలో ఉన్నతస్థాయి వైఫల్యాలు కూడా ఉన్నాయా? భద్రతా వ్యవస్థలు ఎందుకు విఫలమయ్యాయి? సీసీటీవీ పర్యవేక్షణలో లోపాలు ఎలా వచ్చాయి? బాధ్యత ఎక్కడ ఆగుతుంది? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాలి.

రాముడి పేరు మీద నిర్మితమైన ఆలయంలో జరిగిన ఈ వివాదం చివరకు ఒకే సందేశాన్ని ఇస్తోంది. విశ్వాసం సంపాదించడం కష్టం; కోల్పోవడం చాలా సులభం. భక్తుల విశ్వాసాన్ని కాపాడాలంటే న్యాయం జరిగిందని చెప్పడం సరిపోదు. న్యాయం జరిగిందని ప్రజలకు అనిపించాలి. అదే అయోధ్యకు, అదే రామమందిరానికి, అదే భారత ప్రజాస్వామ్యానికి ఇప్పుడు ఉన్న అతిపెద్ద పరీక్ష.